


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 12 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


## మేడారం టెండర్ల లొల్లి

**మంత్రుల మధ్య వర్గ పోరు**

**మంత్రి కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు**




**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అలాగే రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య మేడారం జాతర టెండర్ విషయం లో తలెత్తిన వివాదం తీవ్రతరం అవుతోంది. ఇక్కడ జరుగుతున్న దేమిటంటే ఉమ్మడి ..మిగతా 2లో




## రాజ్యాంగ లక్ష్యాలు చేరువవ్వాలి

**సాంకేతికతతో కొత్త కోర్టులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**శంకుస్థాపన చేసిన రాష్ట్ర చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్**

**భువనగిరి /అక్షిత ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కోర్టుల నూతన భవన శంకు స్థాపన, శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో తెలంగాణ ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి కె. శరత్, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, శ్రీమతి జస్టిస్ కె.సుజన, జస్టిస్ వి. రామకృష్ణ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత, భువనగిరి ప్రధాన సీనియర్ ..మిగతా 2లో



## పేదలందరికీ సొంతిల్లు

**రైతును రాజును చేస్తాం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రైతును రాజును చేయడం పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం ప్రతి అర్హుడికి రేషన్ కార్డు సంక్షేమ ఫలాలు అందించడమే ఇంది రమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవె న్యూ, హౌజింగ్ సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో ..మిగతా 2లో

## అనుమతి పొందిన బ్యాంకుల్లోనే రుణాలు పొందాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** అధిక వడ్డీ వ్యాపారస్తుల వద్ద రుణాలు తీసుకొని ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ పొదుపు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ ఆరో బ్రాంచ్ ను ఆయన ..మిగతా 2లో

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నిత్య కళ్యాణం

**అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు**



**భువనగిరి /అక్షిత ప్రతినిధి :** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శనివారం విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలల తో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అష్టలక్ష్మి మండపంలో ..మిగతా 2లో

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నిత్య కళ్యాణం



మొదటి పేజీ తరువాయి...

వేద మంత్రాలతో మంగళ ధనుల మధ్య విశేషంగా స్వామివారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు.

## మేడారం టెండర్ల లొల్లి




మొదటి పేజీ తరువాయి...

జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యే అందులో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖను కాదని ఇన్చార్జి మంత్రి శ్రీనివాస్ రెడ్డి తన సొంత వ్యక్తులకు చెందిన కంపెనీకి టెండర్ ఇచ్చినట్లు సమాచారం. అసలు వివాదం తెలంగాణలోని ప్రముఖ పండుగ అయిన మేడారం జాతర టెండర్ ప్రక్రియపై ఈ విభేదం నెలకొంది. ఎండోమెంట్స్ మంత్రి అయిన కొండ సురేఖ, టెండర్ ప్రక్రియలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకుంటున్నారని, తనకు అనుకూలమైన కాంట్రాక్టర్లకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు.ఆరోపణలు, ప్రత్యారోపణలు మంత్రి సురేఖ అనుచరులు, టెండర్ ప్రక్రియలో పారదర్శకత, నాయకత్వాన్ని కాపాడాలని కోరుతూ, పొంగులేటి దానిపై దురుద్దేశపూరితంగా ప్రభావం చూపుతున్నారని అంటున్నారు. మరోవైపు, పొంగులేటి వర్గం మాత్రం, పండుగ సజావుగా నిర్వహించేందుకు అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా జరగాలన్న ఉద్దేశంతోనే ఆయన చర్యలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. పార్టీ ఉన్నత స్థాయికి తరలిన వివాదం ఈ వివాదం కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ దృష్టికి చేరింది. కొండ సురేఖ భర్త కొండ మురళి, పొంగులేటిపై కాంగ్రెస్ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నాటరాజన్‌కు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కరిగేతో చరవాణిలో మాట్లాడినట్లు అలాగే లిఖితపూర్వక ఫిర్యాదు కూడా చేశారని సమాచారం. ఇది వివాద తీవ్రతను చూపిస్తోంది . రాష్ట్ర పాలనపైనా ప్రభావం చూపే అవకాశాలున్నాయి.ఈ వివాదం ఇప్పటికి సంబంధించిందే కాదు,గత విభేదాలు కూడా ఉన్నాయి ఇది మంత్రి సురేఖ %-% శ్రీనివాస్ రెడ్డి మధ్య తొలి విభేదం కాదు. గతంలో భద్రకాళి ఆలయ పండుగ ఏర్పాట్ల విషయంలో కూడా వీరిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంలో చీలిక ఏర్పడింది.ఈ వివాద పరిష్కారం కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఇది మేడారం జాతర నిర్వహణపై మాత్రమే కాకుండా, తెలంగాణ కాంగ్రెస్ లోని శక్తి సమీకరణాలపై రాష్ట్ర ప్రభుత్వ ఆస్థిరతపై కూడా ప్రభావం చూపించే అవకాశం ఉందనీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా మంత్రులు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని వివాదాలకు తావు లేకుండా మేడారం జాతర సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఈ విషయంపై వెంటనే సయమనం పాటించేలా ఇరువురు మంత్రులకు సముదాయించి సమన్వయంతో కృషిచేసి మేడారం జాతర పనులు సజావుగా సాగేందుకు పటిష్ట శాశ్వత పనులు నిర్వహించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని రాష్ట్రం నుంచే కాక వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అన్ని సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసి జాతర దగ్గరకు రాకముందే పనులు పూర్తి చేసి క్వాలిటీ కంట్రోల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తూతూ మంత్రంగా కాకుండా సమర్థవంతంగా అభివృద్ధి పనులు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

# రాజ్యాంగ లక్ష్యాలు చేరువవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత, భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శిరీష, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంతరావు , జిల్లా పరిపాలన యంత్రాంగం, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంశ్ యాదవ్, జిల్లా పోలీసు యంత్రాంగం, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటయ్య గౌడ్, కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, జిల్లాలోని రామన్నపేట, చౌటుప్పల్ , ఆలేరు మరియు భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ఉన్నత న్యాయస్థాన చీఫ్ జస్టిస్ కి, న్యాయమూర్తులను సన్మానించి మెమెంటోలను అందచేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెన్నెల మరియు జె భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఆర్.పాఠశాల విద్యార్థినిలచే స్వాగతనృత్యం చేయించారు.

నేడు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తులు బాలికలకు శు భాకాంక్షలు తెలిపి వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ భువనగిరి హైదరాబాద్ కు దగ్గర్లో ఉండి భువనగిరి కోర్టులపై భారం అధికంగా ఉంటుందని దీనికై సాంకేతికంగా , ఇతరుల వనరుల పరంగా ఎంతో అవసరం ఉంటుందని దీనికై త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని శంకుస్థాపన నిర్వహించటం జరిగిందని, ముఖ్యంగా న్యాయవ్యవస్థలు రాజ్యాంగ లక్ష్యాలను చేరుకోవటానికి ప్రజలకు న్యాయం అందించటానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ శాఖలోని ఉద్యోగులు చిత్త శుద్ధితో నైతిక విలువలు కాపాడుతూ కృషి చేయాలని, వ్యవస్థలు ఎంత పటిష్టంగా ఉంటే తద్వారా దేశం పురోగమిస్తుందని తెలిపి దేశ సాయుధ దళాలు జాతి రక్షణకోసం ముందుండి దేశ సేవ చేస్తున్నారని దానిని మనం ఆశయంగా తీసుకోవాలని వ్యవస్థలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని అనుసరిస్తూ మనం సేవలు అందించాలని తెలిపారు. యాదగిరిగుట్టలో మంచిర్యాల జిల్లా శంకుస్థాపనను కూడా వర్చువల్ విధానంలో నిర్వహించారు.



# పేదలందరికీ సొంతిల్లు

మొదటి పేజీ తరువాయి...

కలిసి శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి గువ్వలగూడెం వరకు రూ. 2.60 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ముజ్జుగూడెం గ్రామంలో 3.68 కోట్ల రూపాయలతో వివిధ రోడ్లు మంజూరు చేసుకొని కొన్ని పూర్తి చేసుకున్నట్లు కొన్ని టెండర్ దశలో ఉన్నాయని అన్నారు. పైనంపల్లి గ్రామంలో 12.59 కోట్లతో రోడ్లు వివిధ అభివృద్ధి పనులు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్ 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు, పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు.రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వమని, ప్రజలు ఆదరించి, ప్రభుత్వానికి వెన్నంటి ఉండాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి పొందిన బ్యాంకుల్లోనే

# రుణాలు పొందాలి

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ చిన్న గృహ అవసరాల కోసం లోన్ యాప్స్ ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు తీసుకోవడం ద్వారా నమ్మకంతో తక్కువ వడ్డీ సౌకర్యం ఉంటుందన్నారు. ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ ఎస్ కే హమీద్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు సొసైటీల ద్వారా సభ్యత్వం తీసుకోవడం వలన పొదుపు ఆవశ్యకతపై అవగాహన, సభ్యులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామన్నారు. ఫినో పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రజలకు వంద రూపాయలకే సేవింగ్ అకౌంట్ ను తీసుకోవచ్చని దీని ద్వారా వందరోజుల ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, పీఎం కిసాన్, గ్యాస్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలకు వర్తించే విధంగా అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ సబ్సిడీలను పొందే అవకాశం ఉంటుందన్నారు. పొదుపు డిపాజిట్లపై 12 శాతం వరకు వడ్డీ ఇస్తున్నామన్నారు. కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ రుణాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, బెజ్జం సాయి, బ్యాంకు క్లస్టర్ హెడ్ రాజేంద్రప్రసాద్, మేనేజర్ వేణు, నరసింహా, శశిధర్, డైరెక్టర్ భూతం చంద్రశేఖర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు అగ్రకులాల కుట్ర

**42% బీసీ రిజర్వేషన్లపై కోర్టుస్టేవిధించడం బాధాకరం**

**బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి**

**కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్**



42% రిజర్వేషన్ల విషయమై హైకోర్టు స్టే యివ్వడం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు అగ్రకులాలు కుట్ర చేస్తున్నాయని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 60% కి దగ్గరలో ఉన్న బీసీల జనాభా కి 42 శాతం రిజర్వేషన్లు సాధనకు కృషి జరుగుతుంటే ఓర్వలేని కొంతమంది కోర్టు ద్వారా అడ్డుకొని బీసీల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అగ్రకులాల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తెస్తే ఏ ఒక్కరు కూడా వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. బీసీ సమాజంలో ఎంతోమంది పేదలు ఉన్నారని వారికి మేలు చేసేటువంటి 42% రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమైందని అభివర్ణించారు. బాధాకరమన్నారు. రిజర్వేషన్ల అడ్డుకునే కుట్రను ప్రతి ఒక్క బీసీ నాయకుడు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం తో పాటు ఎన్నో ఉద్యమాల్లో ముందున్న బీసీలు నేటికీ హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. బీసీ ప్రజలంతా చైతన్యమై రిజర్వేషన్ల సాధనకు ఐఖ్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు 50 శాతానికి ఉంచకుండా పరిమితి విధిస్తూ గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2018 లో చేసిన చట్టం బీసీలకు ఉరితాడైందని మండిపడ్డారు. బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించకుండా భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి, భాజపాలకు చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదు అని అన్నారు. అవసరమైతే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేయాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**డీఎస్పీ శివరాం రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన నల్లగొండ మిలాద్ కమిటీ**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మహారాష్ట్ర ఇండోర్ దసరా ఉత్సవాల్లో భాగంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ అనుచిత వ్యాఖ్యలతో ముస్లింల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని నల్లగొండ మిలాద్ కమిటీ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక డీఎస్పీ శివరాం రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు .వెంటనే రాజాసింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేకసార్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి జైలు జీవితం గడిపిన మార్పు రాలేదని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ అడ్వకేట్ మసీ ఉద్దీన్, సెక్రటరీ ఆబిద్, కాజా హౌస్ మోహియోద్దీన్, ఫసియుద్దిన్, జమాల్ ఖాద్రి, అహ్మద్ ఇమ్రాన్ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్త్రీలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మహిళలు అన్ని రంగాల్లో సాధికారికత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని మొట్ట మొదట దేశంలో



బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందన్నారు. విద్యార్థినిలు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదన్నారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆ వార్తలు అవాస్తవం

**నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** వాడపల్లి పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం. దామచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్దు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేశారని వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీని ఆదేశించినది అని వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాస్తవ విషయాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు వార్తాపత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రిజర్వేషన్లు సాధించే వరకు పోరు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఎంసీపీఐయు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేయాలని దీనికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని మిర్యాలగూడలో నిరసన కార్యక్రమం చేసి జ్యోతిబా పూలే విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అణిచి వేతకు గురి చేస్తూ విద్యా, వైద్యం, ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారతదేశంలో భాగం విద్యా వైద్యం ఉద్యోగం ఉపాధి రంగాలతో




పాటు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణచివేసేందుకు సాగుతున్న కుట్రలో భాగమే 42 శాతంతో రాజకీయ పునరేకీకరణ ద్వారానే సాధ్యమని తెలిసినా కాలయాపన చేస్తూ బీసీ 42 శాతం రిజర్వేషన్ పై హైకోర్టులో స్టే రావడానికి కారణం అయింది అన్నారు పాలక పార్టీతో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల అందరి పాత్ర ఉందని ఇది బహుజన సమాజం ఆత్మగౌరవంపై సాగుతున్న దాడి అన్నారు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పెద్ద ఎత్తున ఎంసిపిఐయు పోరాడుతుందన్నారు కార్యక్రమంలో ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల భరత్ , కిరణ్, చక్రి, మధు, నరేష్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక పెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాధారాపు మల్లేశం



**వలిగొండ/ అక్షిత న్యూస్:** కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సి డబ్లూ ఎఫ్ ఐ) భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా వలిగొండ మండలం మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం ఎన్నికయ్యారు. ఈనెల 8,9 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ 4వ రాష్ట్ర మహాసభలు జరిగాయి ఈ మహాసభల్లో మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన రాధారపు మల్లేశం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఆయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలను నిర్మించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు వెల్ఫేర్ బోర్డు పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో 12 ను సవరించి బోర్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 1996 కేంద్ర చట్టం 1998 చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను రక్షించాలని డిమాండ్ చేశారు భవన, ఇతర నిర్మాణరంగా కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని పని ప్రదేశంలో మహిళా కార్మికులపై జరుగుతున్న దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని కోరారు వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న నిధుల దుర్వినియోగం పైన సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఈ మండలంలో భవన నిర్మాణ కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు

# డి ఈఓ అక్రమాలపై విచారణ జరిపించాలి

**వేనేపల్లి పాండు రంగారావు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** నల్లగొండ విద్యాశాఖా ధికారి (డిఇఓ)ని బదిలీ చేసి అతని కాలంలో జరిగిన అవకతవకలు అక్ర మాలు అన్యాయాలు వెలికితీసి బాధ్యులను శిక్షిం చాలి, ఒక అధికారిని నియమించి విచారణ చేయాలని తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండు రంగారావు కోరారు. శనివారం విలేఖరు లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాక అత్యంత కీలక విద్యా వ్యవస్థ మరింత భ్రష్టు పట్టిందన్నారు. సీమాంధ్ర పాలన పోయినా కూడా నారాయణ చైతన్యల ప్రభావం పోలేదు, సరికదా అనేక తెలంగాణ పాఠశాలలు కళాశాలలు మూలన పడ్డాయి, మూత పడ్డాయన్నారు. సమాజ పురోభ:వృద్ధికి పిల్లలు పాఠశాలలు చాలా కీలకం. ముఖ్య మంత్రి ఈ శాఖను తన దగ్గర పెట్టుకుని ఏమి పట్టించుకోవడం లేదన్నారు. నల్లగొండ జిల్లా విద్యాధికారి దీన్ని అవకా శాంగా తీసుకుని ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వ పెద్దలను, అదికారులను, ప్రసన్నం చేసుకుని, దాదాపు 7 సంవత్సరాలుగా ఒక్కడే ఇక్కడే తిష్ట వేసుకు కూర్చున్నాడన్నారు. అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడన్నారు. ఇంత చేస్తే ఇతను రెగ్యులర్ డిఇఓ కూడా కాదు. ఇతని కంటే అర్హతలున్నవాళ్లు చాలా మంది ఉన్నారు. అయినా ఇతను ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలను మచ్చిక చేసుకుని ఇచ్చే వాళ్లకు ఇస్తూ భయపెట్టే వాళ్ళను భయ పెడుతూ నల్లగొండజిల్లా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాడన్నారు. ఎంతో చైతన్యమున్న అనేక పోరాటాలు చేసిన విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు మౌనం వహిం చడం అత్యంత విచారకరమన్నారు. ఇప్పటికైనా, మంత్రులు అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థి ఉపా ధ్యాయ సంఘాలు అధికారిని బదిలీ చేసి అన్ని రకాల అవకతవకలను వెలికి తీసి ఇతనికి సహకరి ంచిన వారిని శిక్షించాలన్నారు తక్షణ మేనల్లగొండ జిల్లా విద్యాధికారిగా పూర్తి స్థాయిలో నియమిం చాలి, అన్నీ జిల్లాల్లోను డిఇఓలను నియమించాల న్నారు. ఎక్కువకాలం ఉండటమే కాకుండా అనేక అవకత వకలు అన్యాయాలు, అవినీతికి పాల్పడిన డిఇఓపైఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, కోదండరాం, ఆకునూరు మురళి వెంటనే స్పందించాల న్నారు. ఆర్జేడి నల్లగొండ డిఇఓపై చర్యలు తీసుకోవాలన్నారు.

## మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ హక్కుల రక్షణకు కృషి




**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) వరంగల్ జిల్లా మొదటి మహాసభలు ఇన్నర్ వీల్ క్లబ్ లో నిర్వహించారు. అధ్యక్షులు సింగారం బాబు, ప్రదాన కార్యదర్శి జన్ను ప్రకాష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఓరుగంటి జీవన్ కుమార్ కోశాధికారి పత్తిపాక వినయ్ ఉపా అధ్య ఆర్ ,సాంబయ్య బొజ్జా రాజు మైదాం అశోక్ సహాయ కార్యదర్శిగా జక్కిడి రామకృష్ణ బీ ,కోమల సునంద ఎస్,శ్యామ్ కమిటీ నీ 36 మందితో ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జన్ను ప్రకాష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం యూనియన్ తరపున ప్రయత్నం చేస్తామని వారి హక్కులకు భంగం కలగకుండా రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న హాస్టల్ వర్కర్స్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి: శీలం




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలలో,వసతిగృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటియు తలపెట్టిన నిరవధిక సమ్మె సత్తుపల్లి పట్టణంలో 30వ రోజు సమ్మె కు సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మద్దతు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేశారు సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎస్టి హాస్టల్ దగ్గర గిరిజన హాస్టల్స్ డైలీవేజ్ కార్మికుల సమావేశంలో పాల్గొన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ 2017 సంవత్సరంలో జారీ చేసిన జిఓ 527 ప్రకారం కేటరింగ్ విధానం అమలు చేశారని దీంతో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం 12 వేల నుండి 9200 కు తగ్గించారని తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేసి జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని,అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థికశాఖ 2021 లో తెచ్చిన జిఓ 64 వల్ల డైలీ వేజ్ వర్కర్స్ కు నెలకు 4 నుండి 12 వేల రూపాయల వరకు తగ్గుతున్నాయని తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేయాలని లేకుంటే సమ్మె ఉధృతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని తక్షణమే విడుదల చేయాలని కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుర్తింపు కార్డులు,ఈ ఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో: కార్మికులు సుశీల సీతారత్నం,లక్ష్మీదేవి,పార్వతి, సత్యావతి,లక్ష్మి,నాగమణి,ఎల్లమ్మ,పద్మ,జమలమ్మ,సునీత రాఘవమ్మ, సత్యానారాయణ,,వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ధైర్యానికి ప్రతీకగా నిలిచిన భవాని, సమాజానికి స్ఫూర్తి

### దొంగతనానికి వచ్చిన వ్యక్తిని ధైర్యంగా ఎదురుకున్నా 13 ఏళ్ళ బాలిక



**అక్షిత న్యూస్ / గాజులరామరం :** ప్రతీ రోజూ మనం పత్రికల్లో, సోషల్ మీడియాలో నేరాల వార్తలు చదువుతూనే ఉంటాం. కానీ వాటి మధ్యలో కొన్నిసార్లు ఒక చిన్న కిరణం వెలుగుతుంది , అది ధైర్యం, ఆత్మ స్థైర్యం, మనసుకు నమ్మకం కలిగించే స్ఫూర్తిదాయక సంఘటన. అలాంటి కాంతి ఇప్పుడు చింతల్ భగత్ సింగ్ నగర్‌లో వెలిగింది ౦ 13 ఏళ్ల భవాని రూపంలో. నేటి తరంలో చాలామంది పిల్లలు మొబైల్ గేమ్స్, సోషల్ మీడియాలో మునిగిపోయి ఉంటే, భవాని మాత్రం తన చుట్టూ జరుగుతున్నది గమనించే చురుకుదనం చూపించింది. ఒక సాదాసీదా మధ్యాహ్నం ఆమె జీవితంలో అసాధారణ సంఘటనగా మారింది. భవాని కుటుంబంతో చింతల్ భగత్ సింగ్ నగర్‌లోని రోడ్ నంబర్ 12లో నివసిస్తుంది. వారి ఇంటి కింద ఉన్న పోర్షన్‌లో ఉమా మహేశ్వరి, చంద్రశేఖర్ దంపతులు తాళం వేసి బయటకు వెళ్లారు. ఈ అవకాశాన్ని గమనించిన ఒక దొంగ, తాళం పగలగొట్టి లోపలికి చొరబడ్డాడు. పైన ఉన్న భవానికి కింద నుంచి ఏదో అనుమానాస్పద శబ్దం వినిపించింది. తడబాటు లేకుండా కిందికి పరుగెత్తి చూసేసరికి దొంగను గుర్తించింది. భయపడకుండా "నువ్వెవరు?" అని సూటిగా ప్రశ్నించిన భవాని, ఆ దొంగను పట్టుకునే ప్రయత్నం చేసింది. తను చిన్నపిల్ల అని భావించిన దొంగ, ఆమె ధైర్యాన్ని చూసి భయపడి పారిపోయాడు. భవాని ఆ దొంగ వెంట వీధి చివరి వరకు వెంబడించింది. చివరికి దొంగ ఎటూ దొంగతనం చేయకుండా పారిపోయాడు. ఈ సంఘటనను చూసిన పొరుగువారు, భవాని ధైర్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. "ఇంత చిన్న వయసులో ఇంత ధైర్యం చూపించడం నిజంగా స్ఫూర్తిదాయకం," అంటూ స్థానికులు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంటివారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవడంతో, భవాని ధైర్యానికి నెటిజన్లు అభినందనలు తెలియజేస్తున్నారు. "అసలు సాహసం వయస్సుతో కాదు, మనసుతో వస్తుంది" అనే విషయాన్ని భవాని నిరూపించింది. ఇలాంటి చిన్నారుల ధైర్యం సమాజంలో భయాన్ని కాదు, నమ్మకాన్ని పెంచుతుంది. భవాని చూపిన ఆత్మవిశ్వాసం ప్రతి పిల్లలో ఉండాలి , చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనించే కళ్ళు, సత్యానికి నిలిచే ధైర్యం, క్షణంలో స్పందించే నైపుణ్యం

# అధిక వడ్డీ పేరుతో
# 50 కోట్ల బురిడీ








**మాయమాటలతో బురిడీ నిరక్షరాస్యులైన గిరిజన తండా ప్రజలే వాడి టార్గెట్**

**ఏజెంట్లు ద్వారా వసూలు చేసిన నిందితుడు**

**రమావత్ బాలాజీ నాయక్ అరెస్ట్**

**నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** అధిక వడ్డీ పేరుతో ఆశ చూపి దాదాపు 50 కోట్ల మేర అమాయక ప్రజల వద్ద నుండి ఏజెంట్ల ద్వారా వసూలు చేసి మోసం చేసిన నిందితున్ని ఆరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీస్, అధిక వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తా.

**నిందితుని వివరాలు.**

రామవత్ బాలాజీ నాయక్ తండ్రి జవహర్ లాల్ వయస్సు 26 సం, వృత్తి రియల్ ఎస్టేట్, ఎఫ్ ఓం పలుగు తండా, వద్దిపట్ల గ్రామం, పి.ఏ పల్లి మండలం, నల్లగొండ జిల్లా.

**నేరం చేయు విదానం.**

పలుగు తండా వద్దిపట్ల గ్రామానికి చెందిన రామవత్ బాలాజీ నాయక్ 2019 సంవత్సరంలో డిగ్రీలో ఫెయిల్ అయిన తరువాత 2020 సంవత్సరంలో ఐస్ క్రీమ్ పర్లాల్ వ్యాపారం కొరకు బందువుల వద్ద ఐదు లక్షల రూపాయలు రెండు రూపాయల వడ్డీతో తీసుకొని వ్యాపారంలో నష్ట పోయినాడు. తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని డబ్బులు రెండు రూపాయల వడ్డీకి దొరకగపొగ ఆరు రూపాయల వడ్డీ ఇస్తానని ఆశ చూపి నమ్మించి. అదే గ్రామానికి చెందిన వారి నుంచి 10 లక్షలు ఒకరి వద్ద, ఐదు లక్షలు మరొకరి వద్ద తీసుకొని వడ్డీ చెల్లిస్తూ నమ్మించగా వీరిని చూసి మరి కొంత మంది ఏజెంట్లను పలుగు తండా మరియు చుట్టూ ప్రక్కల గిరిజన తాండలు, గ్రామాల నుండి ఏర్పాటు చేసుకొని అధిక వడ్డీ ఇస్తానని ఆశ పెట్టి వీరి వద్ద డబ్బులు తీసుకొని వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి నెలకు 10 రూపాయల వడ్డీ చెల్లించేవాడు. బాలాజీ నాయక్ తన విలాసవంతమైన జీవన శైలిని ఖరిదైన కార్లు మరియు విల్లాలు కొనుగోలు చేసి జనాల నమ్మకాన్ని చూరగొన్నాడు. ఈ విదంగా ఏజెంట్లు (తన బందువులు, అదే కమ్యూనిటీకి చెందిన స్నేహితులు) చుట్టూ ప్రక్కల గిరిజన తండాలు పుట్టనగండి తండా, గడ్డమీది తండా, చింతల్ తండా, నక్కల పేట తండా, పావురాల గట్టు, వద్ద పట్ల గ్రామాల గిరిజన ప్రజల వద్ద అదిక వడ్డీ ఆశ చూపి వారి వద్ద డబ్బులు వసూలు చేసి వారికి ప్రామిసరీ నోట్లు వ్రాసి ఇచ్చి ఇట్టి డబ్బులను బాలాజీ నాయక్ కి ఇచ్చేవారు. ఈ విదంగా బాలాజీ నాయక్ కోట్ల డబ్బులు వసూలు చేశాడు. ఇట్టి డబ్బులతో ఇతను మరియు ఇతని బందువుల మరియు స్నేహితుల పేర్లతో వ్యవసాయ భూములు, ఇండ్లు కరీదైన కార్లు, బైక్ లు కొని జల్సాలు చేసేవాడు. ఇంకా అధిక డబ్బులు వసూలు చేసే ఉద్దేశంతో నెలకు 10 రూపాయల వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి కోట్లలో డబ్బులు వసూలు చేసి వడ్డీ మాత్రమే ఇచ్చి బాదితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుకల వడ్డీ ఇచ్చినట్లు వ్రాసి పాత ప్రామిసరీ నోటు తీసుకొని కొత్త ప్రామిసరీ నోటు అదే అసలు అమౌంట్ కి వ్రాసి ఇచ్చేవాడు. ఇలా వచ్చిన కోట్ల డబ్బులతో పాప్ పర్మిషన్ ల కోసం సుమారు 2.3 కోట్లు, స్టాక్ మార్కెట్ లలో పెట్టుబడులు పెట్టి నష్ట పోయినాడు. బ్యాంక్ లో వచ్చే వడ్డీ కంటే పది రేట్లు ఎక్కువ వడ్డీ ఇవ్వడం తో జనాలు ఆకర్షితులై బాలాజీ నాయక్ కి అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా బాదితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేక పోయే సరికి బాదితులు బాలాజీ నాయక్ పై వత్తిడి చేయడం ప్రారంబించారు. ఇన్ని డబ్బులు ఇవ్వలేక బాలాజీ నాయక్ బాదితుల నుండి తప్పిచ్చుకొని పారిపోయాడు. ఇతని వద్ద నుండి స్వాదీన పరుచుకున్న వివరాలు పర్చునార్ కార్, స్కార్పియో కారు. (వీటి విలువ సుమారు 80 లక్షలు) విలువైన ఆస్తికి సంబందించిన పత్రాలు మిర్యాలగూడ, హైయత్ నగర్, నేరేడుచర్ల, పలుగు తండా లో ఇల్లు, మరియు దామరచర్ల, వడ్డీపట్లలో వ్యవసాయ భూమి. బాదితులకు వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, (36) ఖాళీ ప్రామిసరీ నోట్లు (77). ఏడు సెల్ ఫోన్లు. (విలువ 5.5 లక్షలు) ఒక రిజిస్టర్ బుక్, %వఙఎవశ్రీ% పీట్. నిందితుణ్ణి నేర ఒప్పుకోలు పంచనామా ప్రకారం సుమారు 106 మంది బాదితులు అని తెలిసింది.

**డబ్బులు వసూలు చేసే ప్రక్రియ.**

బాలాజీ నాయక్ మరియు ఇతని బీనామి ఆస్తులను పోలీస్ విచారణ చేపట్టి, గుర్తించి ప్రభుత్వం ద్వారా జప్తు చేయబడుతాయి తదుపరి కోర్టు ద్వారా బాదితులకు రికవరీ చేయబడతుంది బాలాజీ నాయక్ ని ఈ రోజు అరెస్ట్ చేసి, రిమాండుకి తరలించడం జరుగుతుంది. ఇట్టి కేసులు అడిషనల్ యస్.పి ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలతో విచారణ జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడతూ బాదితులు ఎవ్వరూ వత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని, మద్యవర్తులను నమ్మి మోసపోవద్దు. బాడితులు నేరుగా వారి వద్ద ఉన్న పత్రాలతో గుడిపల్లి పోలీస్ వారిని సంప్రదించి కేసులు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి.

# స్థానిక సమస్యలపై సీపీఎం సమరం"



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పెనుబల్లి మండల పరిధిలోని వి.ఏం.బంజర పట్టణంలో సైడ్ డ్రైన్ లు నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చల మాల విఠల్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన వి.ఏం. బంజర గ్రామ సీపీఎం శాఖ సమావే శంలో పాల్గొన్న విఠల్ మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడదను నివారించాలని,బ్లీచింగ్ దోమలమందు పిచికారి చేయించాలని కోరారు. లేకుంటే పోరాటం చేస్తామని హెచ్చరిం చారు.ఈ సమావే శంలో: మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు,శాఖా సభ్యులు నల్లమల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహా రావు,తడికమళ్ళ చిరంజీవి, చిట్టిమోదు కృష్ణయ్య,చీపి వెంకటేశ్వరరావు తదిత`రులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో వేలు కోల్పోయిన పాలిటి కుటుంబాన్ని ఆదుకున్న వెంకటేష్ కురుమ.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ కుమారుడు అశోక్ కి సెంట్రింగ్ పని చేస్తుండగా వేలికి గాయమై ఇన్ఫెక్షన్ కావడంతో ఒక కాలును ఉస్మానియా ఆసుపత్రిలో పూర్తిగా తొలగించడంతో మైలార్ దేవ్ పల్లి బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు. మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ వారితో పాటు బాబుల్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన పూజారి నరసింహ నామాల రాము సునీల్ సింహాద్రి అశోక్ కుమార్ పూజారి అర్జున్ ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి వారిని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి ఇబ్బందులకు భయపడకుండా ధైర్యంగా ఉండాలని అయన కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉంటారని వారికి ఆర్థిక సాయం అందే విధంగా మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డితో పాటు రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి తో మాట్లాడి ఆర్థిక సహాయం అందేటట్లు చూస్తామని వారి కుటుంబ సభ్యులకు బాధపడకుండా ధైర్యాంగ ఉండాలని చెప్పడం జరిగింది.

## యాదవుల ఐక్యతకు సభ్యత్వం నమోదు

**గనవేని మల్లేష్ యాదవ్**





**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :**యాదవుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. గొల్లపల్లి మండలం నందిపల్లె గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనం ఆవరణలో నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల హరీష్ యాదవ్, దోరగాండ్ల జగన్, యాదవ్, జుర్రు శ్రీనివాస్ యాదవ్, మోతుకు మహేష్ యాదవ్, గడ్డం తిరుపతి యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు. అనంతరం నందిపల్లె యాదవ సంఘ సభ్యులు మొత్తం 54 మంది, సభ్యత్వం తీసుకోగా, వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించారు. ఈ కార్యక్రమంలో నందిపల్లె యాదవ సంఘ పెద్ద మనుషులు, సభ్యులు అత్తిని మల్లయ్య, ఎక్కల్ దేవి లక్ష్మన్, ఎక్కల్ దేవి భూమేష్, ఏసాల రాజేందర్, ఎక్కలదేవి గంగామల్లు, ఎక్కలదేవి వెంకటేష్, కారు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పిఎండిడివైతో కొత్త స్కీం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** భారత ప్రభుత్వం నేడు ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన (పీఎండిడివై) పేరుతో కొత్త పథకాన్ని శనివారం ప్రారంభించింది. స్థానిక రైతువేదిక వద్ద అధికారులు, రైతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ ప్రాధాన్యత గల పథకం దేశవ్యాప్తంగా 100 ఆస్పిరేషనల్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్‌లను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉంచుకుంది. 2025%-%2031 ఆర్థిక సంవత్సరాల వరకు అమలు చేయబడే ఈ ఆరు సంవత్సరాల ప్రణాళిక ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఉద్దేశ్యంగా ఉందన్నారు.ప్రారంభ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి ప్రసంగం దేశవ్యాప్తంగా ఉన్న పీఎంకెఎస్కె కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారమైంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల రైతులు, డీలర్లు ప్రత్యక్ష ప్రసారాన్ని ఉత్సాహంగా వీక్షించారు. పథకానికి తమ మద్దతును తెలియజేస్తూ బేనర్లు ప్రదర్శించారు.

మిర్యాలగూడ, హాల్యా తిరుపురారం, ఖమ్మం 150 మంది రైతులు, డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఏడీఏ ఇన్‌చార్జ్ సైదానాయక్, ఏఈఓ ఎండి.షఫీ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజర్ (మార్కెటింగ్) ఎస్.కరప్పయ్య నిర్వహించారు.ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం రైతులకు విశేష లాభాలను అందించి, దేశ వ్యవసాయ అభివృద్ధికి ముఖ్యమైన మద్దతు ఇవ్వనున్నదన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కొమ్మూరి



**చేర్యాల/దూలిమిట్ట అక్షిత ప్రతినిధి:** దూలిమిట్ట మండల కేంద్రంలోని దుబ్బుడు పాపి రెడ్డి మరియు తాళ్ళపల్లి రామస్వామి మరణించినారు. ఇట్టి విషయం తెలుసుకోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, శనివారం దులుమిట్ట గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ కార్యక్రమంలో దూలిమిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సాయిలు గౌడ్, చేర్యాల గూడ మార్కెట్ కామిడి వైస్ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చల్ల లత, గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల బుచ్చిరెడ్డి, బెక్కల్ దేవస్థాన చైర్మన్ చొప్పరి మల్లేశం, మండల కార్యదర్శి కనక రాములు, మాజీ సర్పంచులు సందీటి లక్ష్మి, సుద్దాల రేణుక నరసింహులు, నాయకులు యాదగిరి, శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, పాపిరెడ్డి, రాజు, బ్రహ్మాచారి, నరహరి, కమలాకర్, మరియు బెక్కల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహులు, యూత్ నాయకులు తూశాలపురం బాబు, చిలుక గోవర్ధన్, సుద్దాల సాయి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మూగరోదన వినిపించదా..!

**చర్ల కేంద్రంగా యథేచ్ఛగా గోవుల అక్రమ రవాణా**

**మూగజీవాలతో వ్యాపారం**

**తరిగిపోతున్న పశు సంపద**

**కబేళాలకు మూగజీవాలు**

**గుట్టుచప్పుడుకాకుండా కంటెయినర్లలో తరలింపు**



**భద్రాద్రి కొత్తగూడెం / అక్షత ప్రతినిధి.** భద్రాచలం నియోజకవర్గం లోని చర్ల మండల కేంద్రంగా పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వారాంతపు సంతలను, ఆదాయ వనరులుగా మార్చుకుని అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. దీని వెనుక ప్రధాన పార్టీ అని చెప్పుకుంటున్న ఓ నేత ఉండటం గమనార్హం. మూగజీవాలను దళారుల సాయంతో తరలిస్తూ రూ. లక్షలు వెనకేసుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తూ రాత్రికిరాత్రే సరిహద్దులు దాటించేస్తున్నారు. దారి పొడవున కనిపించిన అధికారుల చేతులు తడుపుతూ తమదారికి అడ్డు రాకుండా వ్యాపారులు మార్గం సుగమం చేసుకుంటున్నారు. మండల కేంద్రంలో పేరు మోసిన బడా వ్యాపారి మూగజీవాలను కబేళాలకు తరలిస్తు కొంత మంది తో కలసి చీకటి మాఫియాగా ఏర్పడి రాత్రికి రాత్రే లక్షల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. నామా మాత్రాపు తనీఖీలకు అలవాటు పడిన చీకటి మాఫియా అదును చూసి మూగజీవాలను ప్రదాన చెక్పోస్టుల ద్వారా హైదరాబాద్ కబేలాలకు దాటిస్తూ లక్షల రూపాయాలు అర్జిస్తు న్నారు. సంవత్సరం తిరగని లేగ దూడల నుండి పెద్ద మూగ జీవాల వరకు వీరి అక్రమా కబేళా వ్యాపారానికి బలైవుతూ వీరి బ్యాంక్ అకౌంట్లోకి నగదుగా జమ అవుతున్నాయి.

**గోదావరి రేవు నుండి తరలింపు..**

చర్ల, చత్తీస్‌ఘడ్, ఒడిస్సా, సరిహద్దు ప్రాంతాల నుండి మూగజీవాలను కొనుగోలు చేసి రోజు రాత్రులు మూగ జీవాల అక్రమా రవాణా కోనసాగిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అశోక్ లి ల్యాండ్ ట్రాలీ, డీసీఎం, కంటైనర్ వంటి వాహనాలలో పరిమితి మించి ట్రాలీలలో అయితే 13,నుండి15, డీసీఎంలో 30నుండి40, కంటైనర్లో 60 నుండి 100 వరకు మూగ జీవాలను జంతు రవాణా చట్టం అతిక్రమించి తలిస్తున్నారు. నిబందనలకు విరుద్ధంగా మూగజీవాలను తరలిస్తున్న వాహనాలను ఏవరి కంట పడకుండా గమ్యస్థానాలకు త్వరగ చేర్చే క్రమంలో వాహనాలను 100 కీమీ అతి వేగంతో డ్రైవర్లు నడుపుతున్నారు. ఈ క్రమంలో అతి వేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు (అక్సీడెంట్స్) జరిగిన సందర్భాలు ఉన్నాయి.

**చిన్న బళ్లలోంచి పెద్ద బళ్లలోకి..**

చీకటిలో మూగ జీవాలను రవాణా చేస్తూ సోమ్ము చేసుకుంటున్న మాఫియా తమ వ్యాపార రవాణా విధానాన్ని ఏవరీకి అనుమానం రాకుండా రోజుకో విధంగా మారుస్తున్నారు. గతంలో మూగ జీవాలను డీసీఎం, అశోక్ లీ ల్యాండ్(ట్రాలీ) వంటి వాహనాలలో రాత్రి సమయంలో గుట్టుగా తరలించేవారు. గత కొంత కాలంగా పోలిసులు మూగ జీవాల రవాణా పై ముమ్మార తనీఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చీకటి మాఫియా తమ రవాణా విధానాన్ని డీసీఎం లోంచి కంటైనర్‌లోకి మార్చుకున్నారు. రెండు డీసీఎంలో వెళ్లె మూగ జీవాల లోడ్ ఒక కంటైనర్‌లో వెలుతుండడంతో తమ రవాణా వాహనాల తీరును మార్చారు. కంటైనర్‌లో మూగజీవాలను తరలించే సమయంలో ఏవరికీ అనుమానం రాకుండా కంటైనర్ వెనుక గల డోర్లకు సీల్ వేసి రాత్రి పగలు అనే తేడా లేకుండా గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు.

**యథేచ్ఛంగా పట్టుబడుతున్న ఆగని అక్రమ రవాణా..**

కొంత కాలంగా యదేచ్ఛగా మూగజీవాలను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై పోలిసులు తమదైన శైలిలో ఉక్కుపాదం మోపుతున్నా కూడా వీరి అక్రమ వ్యాపారం అగడం లేదు. ఇందుకు నిదర్శనంగా కొన్ని పట్టుబడిన ఘటనలు కనిపిస్తున్నాయి. పట్టుబడిన గోవులను పోలీసులు గోశాలలకు తరలించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**ఆగని వ్యాపారం**

ఇంతలా నిత్యం ఈ అక్రమా రవాణా వ్యాపారం కోనసాగుతున్న అధికారులు కనీసం తనీఖీలు నిర్వహించకపోవడమే కారణం అనీ ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ రవాణా పై దృష్టి సారించి సదరు సంబందిత శాఖ అదికారులు ప్రదాన చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనా తనీఖీలు కోనసాగించినట్లయితై మూగజీవాల రవాణాను కట్టడి చేయవచ్చు అనీ ప్రజలు అశా భావం వ్యక్తం చేస్తున్నారు.పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతు, మూగజీవాలను, వాహనాలపై కబేళాలకు తరలిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని పలు హైందవ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మూగజీవాల రవాణానను అడ్డుకోవాలని, గో పరిరక్షణ సమితి నాయకులు, హైందవ సంఘాల నేతలు కోరుతున్నారు.

# ధాన్ ధాన్య కృషి యోజన' ప్రారంభోత్సవం

**వ్యవసాయంలో ఉత్తమ పద్ధతులు పాటించాలి**

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.**

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** ధాన్ ధాన్య కృషి యోజన' ప్రారంభోత్సవం: వ్యవసాయంలో ఉత్తమ పద్ధతులు పాటించాలి- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.లో అన్నారు.ఐకార్-నార్మ్ లో పాల్గొన్న రైతులు, శాస్త్రవేత్తలు రాజేంద్రనగర్, హైదరాబాద్ రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ పప్పుధాన్యాల మిషన్ అయిన ధాన్ ధాన్య కృషి యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపులోభాణంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.హైదరాబాద్‌లోని ఐకార్-జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ (ఐసీఏ ఆర్ నార్మ్ ) కూడా ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆన్‌లైన్ ద్వారా పాల్గొంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన రైతులు, శాస్త్రవేత్తలు, సిబ్బందిని ఉద్దేశించి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రసంగించారు. వ్యవసాయ పర్యావరణ వ్యవస్థకు హాని కలిగించకుండా, సహజమైన ఉత్తమ పంట సాగు పద్ధతులను పాటించాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలను కూడా ఆయన వివరించారు. మన స్థానిక పరిస్థితులకు అత్యంత అనుకూలమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలు తీసుకోవాలని ఆయన సూచించారు.




ఈ ఆన్‌లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు, ప్రధానమంత్రి ప్రసంగాన్ని వినేందుకు అకాడమీలోని డా. ఎం.ఎస్. స్వామినాథన్ ఆడిటోరియంలో రైతులు, నార్మ్ శాస్త్రవేత్తలు, ప్రాజెక్ట్/ఒప్పంద సిబ్బంది సహా ఇతర సిబ్బంది, పీజీడీఎం-ఏబీఎం విద్యార్థులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు, డా. రమేష్ నాయక్ సభికులకు స్వాగతం పలికారు. అనంతరం, నార్మ్, ఆర్ఎస్ఎం విభాగం (ఆర్ ఎస్ ఏం డివిజన్) ఇన్‌చార్జి డైరెక్టర్ అధిపతి అయిన డా. వి. రామసుబ్రమణియం ముఖ్య అతిథిని సన్మానించారు.



## దిగువ సీలేరు పవర్ ప్లాంట్ సందర్శించిన

# గంగారం ఇంజనీరింగ్ విద్యార్థులు




**సత్తుపల్లి , అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ)మరియు డిప్లొమా విద్యార్థినీ, విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల అల్లూరి సీతారామరాజు ఈస్ట్ గోదావరి జిల్లా మోతుగూడెం మండలంలో గల ప్రముఖ లోయర్ సీలేరు పవర్ ప్లాంట్ ను సందర్శించటం జరిగింది. సందర్భంగా ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మరియు డిప్లొమా విద్యార్థినీ,విద్యార్థులు తమ సబ్జెక్టులలో తెలివితేటలను,నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి పారిశ్రామిక సందర్శనలు ఎంతగానో అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ డా.వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. కళాశాల ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వృత్తిపరమైన ఇంజనీరింగ్ డిగ్రీని అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కెరీర్ లో పారిశ్రామిక సందర్శనకు ప్రాముఖ్యత ఉందని, ఇది కళాశాల పాఠ్యాంశ్యాల్లో భాగంగా పరిగణించబడుతుందని ప్రధానంగా ఇంజనీరింగ్ కోర్సులలో కనిపిస్తుందని. పారిశ్రామిక సందర్శన యొక్క లక్ష్యాలు విద్యార్థినీ, విద్యార్థులు కంపెనీల అంతర్గత పని గురించి అందించటం జరిగిందని, వృత్తిపరమైన తెలివితేటలను సంపాదించడానికి టెక్స్ట్ బుక్ యొక్క పరిజ్ఞానం సరిపోదు మంచి లక్ష్యంతో వెళ్లాలనే విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఆచరణాత్మక దృక్పథాన్ని అందిస్తాయి అని ఉపాధి ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మకంగా నేర్చుకునే అవకాశాన్ని అందిస్తుంది ఇది కళాశాలలో బోధించబడే సైద్ధాంతిక జ్ఞానానికి ప్రస్తుత పారిశ్రామిక సందర్శనకు పరిశ్రమలతో సంభాషించడానికి మరియు పారిశ్రామిక వాతావరణం గురించి మరింత అవగాహన చేసుకోవడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తాయి అని తయారీ మరియు సేవలు మార్కెటింగ్ వంటి వివిధ రంగాలలో విద్యార్థినీ, విద్యార్థులకు క్రియాత్మక అవకాశాలను అందించే లక్ష్యంతో విద్యార్థినీ ,విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు కళాశాలలు ఏర్పాటు చేస్తాయి అని పారిశ్రామిక సందర్శన బోధన యొక్క వ్యూహాత్మక పద్ధతుల్లో ఒకటిగా పరిగణించబడుతుంది అని దీని వెనుక ఉన్న ప్రధాన కారణం పని పద్ధతులు మరియు ఉపాధి పద్ధతుల ద్వారా ఆచరణాత్మకంగా విషయాలను తెలుసుకోవడానికి విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అని అంతేకాకుండా పరిశ్రమలలో ఆధునిక పారిశ్రామిక ఆటోమేషన్ యొక్క పని విధానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవటంతో పాటు వారికి భవిష్యత్తులో కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందుటకు వాటి మీద సరైన అవగాహన ఉండటానికి ప్రస్తుత తరుణంలో ఆధునిక పారిశ్రామిక ఆటోమేషన్ రంగం ఎంతగా పరిగణించబడుతుందో ప్రత్యక్షంగా చూసి తెలుసుకొని, నేర్చుకోవడం జరుగుతుందని, పారిశ్రామిక సందర్శన వల్ల విద్యార్థులు ఆ కంపెనీల్లో మంచి సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి సహాయపడుతుందని, భవిష్యత్తులో మంచి ఉద్యోగాన్ని పొందేందుకు కంపెనీల జ్ఞానాన్ని పొందవచ్చు అని విద్యార్థులు పారిశ్రామిక సందర్శించిన తర్వాత ఉద్యోగం పొందడానికి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదని చెప్పారు.

ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి లోయర్ సీలేరు పవర్ ప్లాంట్ ను సందర్శించిన సందర్భంగా పవర్ ప్లాంట్ విలువను వివరిస్తూ భవిష్యత్తు తరాలకు పవర్ ను అందించాలంటే మనము జాగ్రత్తగా వాడుకొని భవిష్యత్ తరాలకు అందించగలిగితే అంతగా భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. పవర్ యొక్క విలువలను వాటిని శుద్ధి చేయటం మరియు భూగర్భ పవర్ ను పెంపొందించడం అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. నీటిని భవిష్యత్ తరాలకు అందించాలంటే నీటిని ఓడిసిపెట్టాలని, సంరక్షించు కోవాలని దీనివల్ల భూమి మీద జీవరా శులన్నిటికీ ఇది ఎంతగానో అవసరమని తెలియ జేసారు. ఈ పారిశ్రామిక సందర్శన కార్యక్రమాన్ని విభాగాధిపతి ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారు. షేక్.సైదులు, శ్రీమతి కె.ప్రతిమ యన్ జి వి.కృష్ణ ల పర్యవేక్షణలో నిర్వహించటం జరిగింది.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన సాయి స్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ విద్యార్థులు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** హైదరాబాద్ సఫిల్ గూడా డి.ఎ.వి స్కూల్ నందు 10,11 వ తేదీలలో నిర్వహించిన డి.ఎ.వి స్టేట్ లేవేల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో తమిళనాడు,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకుచెందిన 20 పాఠశాల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బి.గంగారం లోని సాయి స్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తణుకు శేష సాయి శ్రీ విద్యార్థులను అభినందిస్తూ, ఈ సంవత్సరం స్టేట్ లెవెల్ గేమ్స్ లో మా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారని, అథ్లెటిక్స్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ పథకాలు సాధించి అగ్రగామిగా నిలిచారనితెలిపారు.14 సంవత్సరాలు విభాగంలో: ఛెస్ కాంపిటీషన్ లో ఛెస్ టీమ్ ప్రథమ స్థానాన్ని, 19 సంవత్సరాలు బాలుర విభాగంలో: వాలీబాల్ టీమ్ ప్రథమ స్థానాన్ని,19 సంవత్సరాలు బాలుర విభాగంలో డిస్కస్ త్రో జి.కె.జి గౌతమ్ ప్రథమ స్థానాన్ని, 17 సంవత్సరాల విభాగంలో: 100 మీటర్ల పరుగులో డి.సాయి విఘ్నేష్ ద్వితీయ బహుమతిని, 200 మీటర్ల పరుగులో ఎస్. లోకేష్ తృతీయ బహువ ంతిని,400 మీటర్ల పరుగులో ఎల్.లిఖిల్ ద్వితీయ బహుమతిని,800 మీటర్ల పరుగులో కె.ఆశ్రిత తృతీయ బహుమతిని, షార్ట్ పుట్ విభాగంలో: వై.గౌరీప్రియ ప్రథమ బహుమతిని, డిస్కస్ త్రో విభాగంలో: వై.గౌరీప్రియ ప్రథమ బహుమతిని,14 సంవత్సరాలు విభాగంలో: 100 మీటర్ల పరుగులో ఎల్.మాన్విత ప్రథమ బహుమతిని, 400 మీటర్ల పరుగులో కె. అక్షర ద్వితీయ బహుమతిని,800 మీటర్ల పరుగులో టి.నైనిష ప్రథమ బహుమతిని, షార్ట్ పుట్ విభాగంలో: సిహెచ్. ఉపేక్ష ప్రథమ బహుమతిని సాధించారని తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, అండర్ 19 రన్నింగ్ విభాగంలో ఎ.రోహిత, ఎన్.కృష్ణధీరజ్, ఎస్.దీక్షిత్, లాంగ్ జంప్ విభాగంలో



ఎ.రోహిత, అండర్ 17 కరాటే విభాగంలో జి.కీర్తిశ్రీ, జి.శంకర్, బి.అభిరామ్, కబడ్డీ టిమ్ మరియు వాలీబాల్ టీమ్ లు నవంబర్ నెలలో ఢిల్లీ లో జరిగే డి.ఎ.వి నేషనల్ గేమ్స్ కి సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే డి.ఎ.వి స్కూల్స్ గేమ్స్ లో

మా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనపరుస్తున్నారని, చదువుతోపాటు క్రీడలకు కూడా తగు ప్రాధాన్య తీస్తున్నామని తెలిపారు. విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన పి.డి కె.కుమారస్వామి, పి.ఇ.టి ఎమ్. రామ్ శెట్టి , పి.ఇ.టి కె. వాసుదేవరావ్ లను సాయి స్ఫూర్తి చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి , డి.ఎ. వి తెలంగాణ జోన్-ఎ రీజనల్ ఆఫీసర్ జి.ఆర్.కె. ప్రసాద్ , సాయి స్ఫూర్తి కాలేజ్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద , సాయి స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపాల్ శేష రత్న కుమారి అభినందించారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### ఎస్సీ బాలికల హాస్టల్ లో పోలీసుల అవగాహన సదస్సు.



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** హుస్నాబాద్ బాలికల ఎస్సీ హాస్టల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు, నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది,సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి ఇవి టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

అవగాహన కల్పించిన హుస్నాబాద షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కోణం వెంకటేశ్వర్లు కూతురు వివాహంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ బృందం...





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి సింగరేణి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహించే కోణం వెంకటేశ్వర్లు కూతురు వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం.నూతన దంపతులు దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవన ప్రయాణం సాగాలని వారంతా ఆకాంక్షించి ప్రత్యేక శుభాకాంక్షలు అందించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , పోచం శ్రీనివాస్ , సీతారామరాజు , కాసర్ల సమ్మయ్య , రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , రఫీ , మురళి , రషీద్ , కల్వల శ్రీనివాస్ , శ్రీనివాసరావు , నాగేందర్ , లక్ష్మణ్ , హరికుమార్ , మోసిన్ , సుదర్శన్ , రాంబాబు , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించిన సి ఐ ఎస్ఐ



రామన్నపేట అక్షిత ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు లైసెన్స్ లేకుండా హెల్మెంట్ ధరించకుండా తాగి వాహనాలు నడిపిన త్రిబుల్ రైడింగ్ చేసిన చట్టరీత్య చర్య తీసుకుంటామని ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని లేనియెడల ఎవరిని ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు, మీరు వెంట ఏ ఎస్ ఐ సురేందర్, పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు,

## గుమ్మడిని పరామర్శించిన ఐఎన్టియుసి బృందం...



సత్తుపల్లి, అక్షిత న్యూస్: స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు ఈపి ఆపరేటర్ , జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం కారణంగా హైదరాబాద్ బంజార హిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సత్తుపల్లి లోని తన స్వగృహంలో కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , నాగ ప్రకాష్ , సీతారామరాజు , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు నాయకులు పోశం శ్రీనివాస్ , మల్లారపు కొమరయ్య , కోటి , రఫీ , రషీద్ , పొట్టి కిరణ్ , రాజశేఖర్ , సీతారామరాజు , రాంబాబు , రత్నకుమార్ , తిరుమలరావు , నరేందర్ , సందీప్ , మురళి , సదానందం , మున్వర్ ఖాన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం జరిగితే ఉద్యమాలు చేపడతాం




అక్షిత న్యూస్ మునగాల: బీసీలకు అన్యాయం చేస్తుంటే ఊరుకోము అని అగ్రకులాలా వాళ్ళకి 7 శాతం ఉన్న రిజర్వేషన్ 10 శాతం చేసిన నాడు ఏ బి సి అడ్డుకోలేదు ఈరోజు బీసీ 42 శాతం రిజర్వేషన్ అడ్డుకోవడం అనేది సహించరాని కుట్ర ఇకనైనా కుట్ర చేయటం మానుకోవాలి లేనిచో బీసీలం ఐక్యమై పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నాము మా రిజర్వేషన్ మాకు వచ్చేంతవరకు పోరాటం చేయడానికి సిద్ధముగా ఉన్నాము ఇకనైనా కుట్రలో అడ్డుకోటాలు అణగదొక్కే ప్రయత్నంలో ఉంటే తగినమూల్యం చెల్లించుకోక తప్పదు అడ్డుకోవడం మానుకోవాలి బిసి లా ఓట్లు కావాలి గాని బీసీల కు రిజర్వేషన్ వద్ద బీసీల కు అన్ని పార్టీల మద్దతు ఇవ్వాలి లేనిచో ఆ పార్టీ లా మనుగడ కష్టం ఈరోజు జరిగిన మీటింగ్లో బీసీ ప్రధాన కార్యదర్శి వల్లోజు వసంత కుమార్ మాట్లాడారు గడ్డం వినోద్ ఎస్ కే జానీ గారపాకుల నాగరాజు మేడపల్లి సతీష్ గంజి వీరబాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు..

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



డిండి / అక్షిత ప్రతినిధి : కాంగ్రెస్ పాలనను ప్రజల్లో ఎండగట్టాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదు అని ఆయన పేర్కొన్నారు. పథకాల అమలు తక్కువ ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు. నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు. నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నరు.కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది అని ఆయన తెలిపారు.రైతు రాజ్యం కాదు కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన తెలిపారు.పార్టీలో చేరిన వారిలో కడారీ దేవయ్య యాదవ్,పర్వతాలు,పేట వెంకటయ్య, గోలి శ్రీనివాస్ రెడ్డి, యాసాని భూపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,యాదగిరి రావు,సురేష్,తదితరులు ఉన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

**చట్టాలపై అవగాహన అవసరం**

**న్యాయమూర్తి అరుణ్ కుమార్**






మెట్ పల్లి, అక్షిత ప్రతినిధి : చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై మాత్రమే దృష్టి పెట్టి భవిష్యత్తు కోసం ఒక లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆరపేటలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించడానికి బాల్యం నుండే చదువుపై దృష్టి పెట్టి ఒక లక్ష్యం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పుడు మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో చదువుని మధ్యలో ఆపివేయొద్దని సూచించారు. స్కూల్ లో కానీ, ఇంటి వద్ద కానీ ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, ప్రవర్తించినా మౌనం వహించకుండా టీచర్స్ ద్వారా కానీ, పేరెంట్స్ ద్వారా కానీ పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అనంతరం బాలికలకు అండగా ఉన్న పోక్సో, ఇతర చట్టాల గూర్చి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి అరుణ్ కుమార్ పాఠశాల లోని తరగతి గదుల్ని, వంట గదిని, స్టోర్ రూమ్ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రిన్సిపాల్ డి. మాధురి, వైస్ ప్రిన్సిపాల్ శ్యామల, న్యాయవాదులు గజెల్లి రాందాస్, పడిగేల శ్రీనివాస్, ఓగులపు శేఖర్, ఒజ్జల శ్రీనివాస్, కాజీపేట ప్రవంతి, మగ్గిడి నర్సయ్య, నిగా రాజేష్, రాజశేఖర్, నవీన్, పురుషోత్తం మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల ఎదుట వర్కర్ల ధర్నా

**గిరిజన ఆశ్రమ పాఠశాల రోజువారి కూలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**

**ఐలేని మల్లికార్జున్ రెడ్డి బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి**



హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి: హుస్నాబాద్ మండలం మీర్జా పూర్ గ్రామం లోని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ ( జే ఏ సి) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో పాల్గొన్న హాస్టల్ డైలీవేజీ వర్కర్స్ కు మద్దతు తెలుపడం జరిగిందని బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి తెలిపారు

గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ డైలీవేజీ వర్కర్స్ సమస్య లను ప్రభుత్వం పరిష్కారించాలని హాస్టల్స్ డైలీవేజీ వర్కర్స్ యూనియన్ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలవాలని ఆయన కోరారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల ల హాస్టల్ డైలివేజీ గా పని చేస్తున్న వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని కోరుతూ గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధకరం హాస్టల్ ల్లో రోజు అంత కష్టపడిన పనిచేసిన సరి అయినా జీతాలు చెల్లించే పరిస్థితి లేదు కనీసం ఇచ్చే జీతాలు కూడా నెలల కొద్దీ పెండింగ్ లో పెట్టి వర్కర్స్ ను ఇబ్బందులకు గురి చేస్తూన్నారు గిరిజన ఆశ్రమ పాఠశాల ల్లో హాస్టల్ డైలివేజీ వర్కర్స్ గా సంవత్సరాలు కొద్దీ పనిచేసిన పరిమినెంట్ చేయలేదు వర్కర్స్ జీవితం అంత చాలి చాలని జీతాలతో జీవితం గడుపుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటాం అని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం శూన్యం గా వ్యవరిస్తుంది న్యాయమైన డిమాండ్ల కోసం నిరవధిక సమ్మె చేస్తున్న డైలీవేజీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్ లను పరిష్కారించాలని బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నాయకులు మేకల వికాస్ యాదవ్ మాలోత్ సత్యం నాయక్ హాస్టల్ డైలిజ్ వర్కర్స్ మాలోత్ గంగా సింగ్ మానవత్ రమేష్ లావుడ్యా కిసన్ బాలు స్వరూప ధర్మక్క శారదా కల్పనా తదితరులు పాల్గొన్నారు.